విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



98 డీఎస్సీలో మిగిలిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

----- శాసన మండలిలో కోరినఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి -----

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : శాసనమండలి సమావేశాలలో మూడవ రోజు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. 25 సంవత్స రాల నుంచి ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న 98 డీఎస్సీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి .మాట ఇస్తే నిలబెట్టుకుంటాడు అనే విధంగా ఉద్యోగాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. రాష్ట్రవ్యాప్తంగా 98 డిఎస్సీలో అర్హత సాధించిన 4070 మందికి నియం ఉద్యోగాలు కల్పించడమే కాకుండా వారందరికీ మినిమం టైం స్కేల్ వర్తింప చేయడం అభినం దనీయమని తెలిపారు. ఇది ఒక సాహసోపేతం నిర్ణయమని.. ఉద్యో గాలు పొందిన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటారని తెలిపారు. 98డ ఎస్సిలో అర్హత సాధించి ఇంకా మిగిలి ఉన్న అందరకీ వీలు అయినంత త్వరగా ఉద్యోగాలు కల్పిం చాలని రాష్ట్ర ప్రభుత్వానికి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం శాసనమండలిలో విజ్ఞప్తి చేశారు.

సోమిరెడ్డి దళిత బాంధవుడు అయితే.. కాకాణి దళిత ద్రోహి

: టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : వెంకటాచలంలో కాకాణికి పెంపుడు కుక్కలా వ్యవహరిస్తున్న దరిద్రుడు నోరు అదు పులో పెట్టుకోకపోతే ధర్మదెబ్బలు తప్పవు వైసీపీ సానుభూ తిపరుల ఓట్లను టీడీపీ వాళ్లు తీసేస్తున్నారని ఎలా చెబు తావు దరి ద్రుడా వెంకటాచలంలో మీడియాతో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేత దాసి చక్రధర్ మాట్లాడుతూ వైసీపీ వాళ్లఓట్లు తీసేసే దౌర్భా గ్యం,కర్మ మాకు పట్టలేదు. ప్రజాగ్రహం నేపథ్యంలో ఓటమి భయంతోనే వైసీపీ నేతలే దొంగఓట్లు చేర్పించారు. బండారం బయటపడేసరికి దొంగలే దొంగ దొంగ అంటున్నారు. 2019 ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలిచారో..దొంగ ఓట్లతో గట్టెక్కారో అందరికీ తెలుసు. మీలా దొంగ ఓట్లతో గెలవడం కాదు.మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డివచ్చే ఎన్ని కల్లో30వేలమెజార్టీతో ఘనవిజయం సాధించబో తున్నారు. కసుమూరులో సర్పంచ్ దళితుడు. ఎంపీటీసీ దళితులు... మం డల పరిషత్ అధ్యక్షురాలు దళితులు..అయినా పెత్తనం ఎవరు వెలగబెడు తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు దళితుల హక్కుల గురించి మాట్లాడే మా సోదరులు ముందు కసుమూరు పంచాయతీ పెత్తనాన్ని ఆ దరిద్రుడి చేతుల్లో నుంచి తీసుకుని అప్పుడు మాట్లాడండి అని ఎదవ చేశారు.

కార్యకర్త సంక్షేమం కోసమే జగనన్న భీమా : జెసియస్ కో ఆర్డినేటర్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సచివాలయం 1 జనార్ధన కాలనీ లో జరిగిన గృహ సారథులు భీమా నమోదు ప్రక్రియ జరిగింది. కార్యకర్త సంక్షేమం కోసమే జగనన్న భీమా నమోదు చేయడం జరుగుతుంది అని జెసియస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు. రాష్ట్రం లో క్రియాశీలక పాత్ర పోషించిన కార్యకర్తలు గృహ సారథులు కుటుంబాలకు భరోసా జగనన్న ఇస్తున్నారు. నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుతున్న గృహ సారథులు కు అండగా నిలిచి శాసన సభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు భీమా నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నాయి. జనార్ధన కాలనీ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ షేక్ మస్తాన్ వలీ గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తహలీల్ ఫతేహా

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏఎస్పేట దర్గా వద్ద మూడు రోజులుగా జరుగుతున్న దొరసా నమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు సోమవారం జరిగిన తహలీల్ ఫతేహ ఉత్సవంతో గందోత్సవాలు ముగిశాయి. సోమవారం దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హుస్సేన్ పర్యవేక్షణలో మొదటగా శ్రీ హజరత్ వారి జపమాలను భక్తులకు ప్రదర్శించారు. వంద లాది మంది భక్తులు జపమాలను చూసి తరించారు. దర్గా పీఠాధిపతి ఎస్‌జిఎస్ హఫీజ్ పాషా ఆధ్వర్యంలో కుమారుడు దర్గా ఉప పీఠాధిపతి జునేద్ పాషా పీఠాధిపతి గదిలో ఉన్న జపమాల పెట్టెను ప్రత్యేక వేదికలోకి తీసుకువచ్చారు. పోలీసుల బందోబస్తు మధ్య జపమాలను భక్తులకు చూపించారు. అనంతరం దర్గా మహల్‌లో పీఠాధిపతి హఫీజ్‌పాషా ముస్లిం పెద్దలు దర్గా ఈవో సమక్షంలో గంధాన్ని గంధకల శంలో సుగంధ ద్రవ్యాలతో సాంప్రదాయబద్ధంగా కలిపారు. ఈ ఉత్సవంతో అమ్మవారి ఉత్సవాలు ముగిశాయని ప్రకటించారు. ప్రత్యేక ప్రార్థన లు అనంతరం గంధం శ్రీ హజరత్ వారి సమాధికి పట్టించిభక్తులకు పంచిపెట్టారు. ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్ డైరెక్టర్‌ను తొలగించాలి

: ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు :ఉర్దూ అకాడమీలో కరెంట్ అకౌంట్‌లో ఉన్న 38లక్షలరూపా యలను ఉన్నతాధికారుల ఆమోదం లేకుండానే ఖర్చు చేసిన ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్ డైరెక్టర్ అయూబ్ హుస్సేన్ పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్‌హక్ డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగ ణంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశీ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉర్దూ అకాడ మీకి నిధుల కొరత ఉందని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ కేంద్రాలకు సరైన సమయంలో అద్దెలు కూడా చెల్లించని పరిస్థితి ఉండంగా అయూబ్ హుస్సేన్ అప్పటి చైర్మన్ నదీమ్ అహ్మద్ అండతో నిధులను గోల్‌మాల్ చేశారనిఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ అకాడమీ కార్యాలయాన్ని ముట్టడికి పిలుపిస్తామని హెచ్చరించారు. 25 సంవత్సరాలు నుండి ఉర్దూ అకాడమీలో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు పెంచకుండా ప్రభుత్వం ఆటలాడు కుంటుందని ఉర్దూ అకాడమీఉద్యోగస్తులు ఒక పూట తిని ఒక పూట పస్తులుండి ఉద్యోగాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించి వారిని వెంటనే ఆదుకోవాలని ఉద్యోగస్తులకుఅండగా నిలవల న్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర సీపీఐ సహాయ కార్యదర్శి సయ్యద్ సీరాజ్, సయ్యద్ అబ్దుర్ రెహమాన్, షేక్ ఇల్యాస్ పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీని దయాళ్‌కు నివాళులు

విశాలాంధ్ర - రాపూరు: పండిత్ దీని దయాళ్ ఉపాధ్యాయజన్మ దిన సందర్భంగా సోమవారం రాపూరులో భారతీయ జన తాపార్టీ మండలా ధ్యక్షులు దూ డల పెంచలయ్య ప్రదాన కార్యదర్శి తిక్క మనేని వెంకటరత్నం అధ్వర్యాంలోపండిత్ దీనద యాళ్ ఉపాధ్యాయ చిత్రపటా నికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దూడల పెంచల య్య,ప్రదాన కార్యదర్శి తిక్క మనేని వెంకటరత్నం,జిల్లా కా ర్యవర్గ సభ్యులు సామర్ల జయ సింహ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వచ్చ సురేష్, మహి ళా నాయకురాలు పచ్చి గళ్ళ రాముల మ్మ,ప్రతీప్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో నెల్లూరు జిల్లా పరిషత్‌ను అగ్రస్థానంలో నిలబెడతా : ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ప్రజా ప్రతినిధులు, అధికారులస హకారంతో నెల్లూ రు జిల్లా పరిషత్ నుఅన్నిరంగాల్లో అగ్రస్థా నంలో నిలిపేందుకు కృషి చేస్తూ, జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్‌గా రెండేళ్ల పదవీకాలం విజ యవంతంగా పూర్తి చేసుకున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. సోమ వారం జిల్లా పరిషత్ కార్యాలయంలో రెండేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పరిషత్ ఉద్యోగులు ఏర్పాటుచేసిన ఆత్మీ య అభినందన కార్యక్రమంలో ఆనం అరుణమ్మ, విజయ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణ మ్మ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ జడ్పీటిసిగా గెలుపొందిన తనకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసే అవకాశం కల్పిం చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, జెడ్పీ టిసి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచు కుంటూ, జిల్లా పరిషత్ ను అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళుతున్న ట్టు చెప్పారు. రాబో యే మూడేళ్ల పదవీకాలంలో కూడా ప్రజా ప్రతినిధులు, అధికా రులు తనకు పూర్తి సహాయ సహ కారాలు అంది ంచి, జిల్లా పరిషత్ అభి.వృద్ధిలో భాగస్వా మ్యం కావాలని ఆమెకోరారు. అనంతరం జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, విజయ్‌కు మా ర్‌రెడ్డి దంపతులను జడ్పీటిసి సభ్యులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు ఘనంగా సత్కరిం చారు. తొలుత కార్యాలయానికి విచ్చేసిన ఆనం అరుణమ్మ, విజయ్‌కుమార్‌రెడ్డి దంప తులకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలకగా, జిల్లా పరిషత్ ఉద్యో గులు పూలవర్షం కురిపిస్తూ ఆహ్వానించారు. అనంతరం కేక్ కట్‌చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి,వైస్‌చైర్ప ర్సన్లు శ్రీహరికోట జయ లక్ష్మమ్మ, చిగురు పాటి లక్ష్మీ ప్రసన్న, ఆర్డ బ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈలు రంగ వర ప్రసాద్, అశోక్ కుమార్, ద్వామాపిడి వెంకట్రావు, జడ్పీ టిసి, ఎం పీపీ సభ్యులు, జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజల నుండి అందే అర్జీలకు సకాలంలో పరిష్కారంచూపాలి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సోమవారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, తెలుగు గంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ చిన్న ఓబులేసుతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖ ల జిల్లా అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేకదృష్టి సారించాలని, ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసు కోవాలనిసూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో వచ్చిన అర్జీలే మళ్లీ వస్తున్నాయని అలాంటి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలని, లేనిపక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేకపోతున్నామో స్పష్టం గా వివరించాలన్నారు. నిర్దిష్ట గడువు లోగా అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి,డియంహెచ్‌ఓ పెంచలయ్య, డిపిఓ సుస్మిత, హౌసింగ్ పీడీనాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

నెల్లూరులో దక్షిణాంధ్ర భాషా ప్రాంతీయ సదస్సు

: అధికార భాష సంఘం రాష్ట్ర అధ్యక్షులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : తెలుగు భాష పరిపుష్టికి త్వరలో నెల్లూరులో దక్షిణాంధ్ర భాషా ప్రాంతీయసదస్సు నిర్వహించనున్నట్లుగా రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులు, రాష్ట్రతెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్య క్షులు వి. విజయ్‌బాబు తెలిపారు.సోమ వారం నగరంలోని రహదా రు లు,భవనముల అతిధి గృహంలో రాష్ట్ర అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, దాటి వెంకటయ్యలతో కలసి తెలుగు సాహిత్యా భిలాష గల ప్రముఖు లతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషాభి.వృద్ధికి అత్యధిక ప్రాధా న్య మిస్తుందని, అందుకను గుణంగానే రాష్ట్రంలో ని వివిధ ప్రాంతా లలో భాషా సదస్సులు, రచయి తలను ప్రోత్సహిం చటం, శోభాయా త్రలను నిర్వహించడం వంటి వినూత్న కార్యక్రమా లను నిర్వహిస్తు న్నామన్నారు.ప్రాచీనసాహిత్యంతిక్కనకవితాప్రాశ్చత్యం,ఆధునికసాహిత్య ంవంటి అంశాలపై సదస్సులు ఉంటాయ న్నారు. ఈ ఇష్టా గోష్టి సమావేశంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.శివకుమార్, సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పెరుగురామ కృష్ణ,రిటైర్డ్‌ప్రొఫెసర్ బి.రాజేంద్రసింగ్, డా టి వెంకటయ్య పాల్గొన్నారు.

సివికే జూనియర్ కళాశాలలో నాభూమి-నాదేశం



విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని ప్రభుత్వ సివికే జూనియర్ కళాశా లలో రాపూరు మండల యూత్‌క్లబ్ అద్వార్యాంలో నెహ్రూ యువకేంద్రం సహకారంతో యూత్‌క్లబ్ అధ్యక్షులు శివకుమార్ అద్వా ర్యాన సోమవారం పండిత్ దీనిద యాళ్ ఉపా ధ్యాయ చిత్రప టానికి నెహ్రూ యువకేంద్ర జిల్లా యూత్ అధికారి మహేంద్రరెడ్డి, కళా శాల ప్రిన్సిపాల్ వెంకట్‌నాయక్ పూ లమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో రాపూరు మండల యూత్ క్లబ్ అధ్యక్షులు ఎన్ శివకుమార్, ముఖ్య అతిథి మహేంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ నాయక్ ,పెంచలయ్య, కళాశాల సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, నెహ్రూయువకేంద్రవాలంటీర్లుశ్రీవిష్ణు,ఉమాదేవితదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన పెద పవని ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - లింగసముద్రం: ఈనెల 27న జరగనున్న జిల్లా స్థాయి క్రీడలకు పెదపవని ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు తెలిపారు ఈనెల 19 20న మండలస్థాయి తదుపరి కందుకూరు నియోజకవర్గం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాటినట్లు తెలిపారు ఈ గ్రామంలో పాఠశాలకు చెందిన ఎస్ కె నర్సిహా ఎం మోక్ష కె లాస్య ప్రియా ఎస్.కె అన్వర్ ఎస్.కె అబ్దుల్ రహీం సిహెచ్ యశ్వంత్ బి.శరణ్య ఎంపికకు తెలిపారు జిల్లా స్థాయి పోటీలకు తమ విద్యార్థులు తప్పనిసరిగా ఎంపిక అవుతారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు

చంద్రబాబు అక్రమ అరెస్టు నుంచి విముక్తికి అంబేద్కర్ విగ్రహానికి విజాపన పత్రం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు సిటీ వీఆర్‌సి సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడుకి అక్రమ అరెస్టు నుంచి విముక్తి కల్పించాలని , రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యా ంగం అమలు కావాలని .బాబు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ టీడీపిబీసిసెల్‌రాష్ట్రఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వ ర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకు లు, కార్యకర్తలు నల్ల బాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు ...అనం తరం రాజ్యాంగనిర్మాతడాక్టర్‌బాబాసాహెబ్‌అంబేద్కర్‌విగ్రహానికిమధ్యాహ్నం 12 గంట లకు మందు టెండల్లో విజాపన పత్రం అందించారు.

సుమన్ షోటోఖాన్ కరాటి అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో బిఎస్ఎస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

విశాలాంధ్ర - రాపూరు: సుమన్ షోటోఖాన్ కరాటీ అకాడమీ హై దరాబాద్ వారి ఆధ్వర్యంలో నేషనల్ ఓపెన్ కరాటే అండ్ కుంగ్ ఫూ ఛాంపియన్షిప్2023 కార్యక్రమాన్ని ఆదివారం వేంకటగిరి బిఎస్ఎస్ పాఠశాలలో నిర్వ హించడం జరిగింది.ఈకా ర్యక్రమంలో హీరో సుమన్ ము ఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ క్రీడలలో వెంకటగిరి పట్టణ బిఎస్ఎస్ స్కూల్ విద్యార్థులు శ్రీశ గోల్డ్ మెడల్,శ్రీముద్ర గోల్డ్ మెడల్,శ్రీకృతి సిల్వర్ మెడల్, తోపాటు శ్రీచరణి బ్రొంజ్ మెడల్ సాధించారు.

మున్సిపల్ వర్కర్ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: జిల్లాలోని మున్సిపల్ వర్కర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, సోమవారం కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో కార్మి కులు వినతి పత్రంఅందజేశారు. ఏఐటియుసి జిల్లా కమిటీ, నెల్లూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూని యన్ సంయుక్త ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఏఐటిసి జిల్లా అధ్యక్షులు పి.జలానిఖాన్, యూనియన్ అధ్య క్షులు జి.నాగరాజు మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జిపిఎఫ్ ఖాతాలను ఓపెన్ చేయాలని కోరారు. పాత పెన్షన్ విధా నాన్ని అమలు చేసి, క్లాప్ ఆటో డ్రైవర్లకు, స్కూల్స్ స్లీపర్లకు వేతనాలు పెంచాలన్నారు. డైలీ వేస్ కార్మికులకు ఆప్కాస్ నందు చేర్చి, పెండింగ్ వేతనాలు చెల్లిం చాలన్నారు. అలాగే యూపీఎస్ నెంబ ర్లకు కార్మికుల ఆధార్ నెంబర్ లింక్ చేయాలని, ఔట్సోర్సింగ్ పారి శుద్ధ కార్మికులకు కొబ్బరినూనెలు, సబ్బులు, చెప్పులు, యూని ఫామ్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్మికుల ఎదుర్కొంటున్నఅన్ని సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరారు.

చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

-జాయింట్ కలెక్టర్‌కు జనసేన నాయకుల వినతి

విశాలాంధ్ర-నెల్లూరుసిటీ: నెల్లూరు చెరువును ఆక్రమిస్తున్న ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ కు వినతి పత్రం అందజేశారు. లేక్ వ్యూ ఇళ్ళు కారు చౌకగా అంటూ ప్లే కార్డులను పట్టుకుని స్పందన కార్యక్రమం వెలుపల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ లేక్ వ్యూ కాలనీలో చెరువును ఆక్రమిస్తూ కట్టడాలన్న కడుతున్నారని ఆరోపించారు. ఆ కట్టడాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆక్రమణ పాలైన చెరువును సంబంధిత అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. చెరువును ఆక్రమించి కట్టడాల కడుతున్న అక్రమ చొరుబాటు ధారులను అధికారులు కాళీ చేయించాలన్నారు. కనిగిరి రిజర్వాయర్ అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని, ఆ తవ్వకాల పై లోకాయుక్త విచారణలో ఏమి తేలిందని ప్రశ్నించారు. ఆ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మల్దేవ్ కాలనీ మిగిలిన పనులను పూర్తి చేసేందుకు, కాంట్రాక్టర్ కు నిధులు విడుదల చేయాలని కోరారు. తక్షణమే నెల్లూరు చెరువును కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్న ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్, జనసేన నాయకులు శ్రీను, వర్షన్, ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, మౌనిష్, బన్నీ , వెంకీ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానమే ముద్దు : ఫ్యాప్టో

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : సోమవారం ఫ్యాప్టోరాష్ట్ర నాయక త్వం ఇచ్చిన పిలుపు మేరకు నెల్లూరు జిల్లా వివిధ ఉపాధ్యా యసం ఘాల ఆధ్వర్యంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎ.సురేంద్ర రెడ్డి అధ్యక్ష తన,సెక్రటరీ జనరల్ చిట్టేటి రమేష్ ఆధ్వర్యంలో"ఛలో కలెక్టరేట్ " కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామిని తుంగలో తొక్కి,ఎటువంటి భరోసా లేని,ఈ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ వ్యతిరేఖకిస్తున్నా కానీ ఉద్యోగుల పై బలవంతంగా జీపి యస్ విధానాన్ని రుద్దాలని చూస్తుందని తెలియజేశారు. కార్యక్ర మంలో జిల్లా సెక్రటరీ జనరల్ చిట్టేటి రమేష్, రాష్ట్ర పరిశీ లకులు యస్ చిరంజీవి, యన్.వి.రమణయ్య, జిల్లా నాయ కులు, జి.రాజమనోహర్, సి.హెచ్.హజరత్,బొచ్చు డెవిడ్ చినబాబు,ఇ.ధన రాజ్, అచ్చయ్య,దశరథరాములు,పిచ్చి బాబు,వేణుగోపాల్, మాల్యా ద్రి, కృష్ణారెడ్డి, ప్రసాద్, పెంచలయ్య, శివరామి రెడ్డి, సుబ్బారావు, ఖాజా రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

2,4, సెమిస్టర్ ఫలితాలు చేసిన తర్వాతనే ఫైనల్ పరీక్షలు నిర్వహించాలి: ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: డిగ్రీ విద్యార్థులకు సెకండ్ ,ఫోర్త్ సప్లిమెంటరీ పరీక్షలు విడుదల చేసిన తర్వాతే ఫైనల్ ఇయర్ నిర్వహించాలిప్రస్తుతం నెల్లూరు జిల్లాలో విక్రమ సింహపురి పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలకు ఫైనల్ ఇయర్ అక్టోబర్17నుండి ఎగ్జామ్స్ని ర్వహిస్తున్నామని యూనివర్సిటీ అధికారులు తెలియజేశారు దీని వలన విద్యార్థులు నష్టపోతారని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గ్రీవెన్స్‌లో డిఆర్‌ఓకి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి వి.నరేంద్ర, సురేష్ ను పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బుగ్గేశ్వర స్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - రాపూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్ట్‌కు నిరసనగా రాపూరు మండలంలోని ఆకిల వలససమీపంలోని అడవిలో వెలసి యున్న బుగ్గేశ్వరస్వామి ఆలయంలో పంచాయితీలోని అందరు పింఛన్ దారులతో పూ జలు నిర్వహించిన తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్ల పూడి రాఘవరెడ్డి,ఈ సందర్భం గా కొండ్లపూడి రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఈ సైకో జగన్ పాలనలో అన్ని సామాజికవర్గ ప్రజల జీవితాలు నాశనం చేసా దని, అన్యాయన్ని ప్రశ్నిస్తే అక్ర మ కేసులు పెట్టడం మరియు చంపి డోర్ డెలివరీ చేసే కొత్త సంప్రదాయాన్ని తీసుకోని వచ్చారని, చంద్రబాబునాయుడు ఈ అక్రమ కేసులు నుండి కడిగిన ఆణిముత్యంలా ఆబుగ్గేశ్వర స్వామి అశీసులతో త్వ రగా బయటకి రావాలని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్య క్షులు కొండ్లపూ డి.శివారెడ్డి ,రాష్ట్ర ఎస్‌సిసెల్ ఆర్గనైజే షన్ సెక్రటరీ పచ్చిగళ్లా రత్నయ్య,బత్తులసాయి,మండలఎస్సీ సెల్ అధ్య క్షులుఎల కచర్లవేమయ్య,ఐటిడిపిచాంపియన్‌చిదతలరంగారావుమరియు గ్రామంలోనిమహిళలు,పించిన్దారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి



విశాలాంధ్ర - వలేటివారిపాలెం: ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ రామాయపట్నం వద్ద నుండి నెల్లూరు వరకు సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2నుండి13 వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు సీపీఎం వలేటివారిపాలెం ఇంచార్జి జీవీబీకుమార్ పేర్కొన్నారు. సిపిఎం పాదయాత్ర అక్టోబర్ 5న వలేటివారిపాలెం మండలంలోకి ప్రవేశి స్తుందని ఉదయం నలదలపూరు, కొండారెడ్డి పాలెం పంచా యతీలోని కాపుపాలెం, సింగమనేనిపల్లి మీదుగా మధ్యాహ్నం 1గంటకు పోకూరు చేరుతుందని పోకూరులో సభ జరుగుతుందని అన్నారు. తిరిగిపాదయాత్ర సాయంత్రం 4గంటలకు ప్రారంభమై పొలినేనిపాలెం మీదుగా ఐదున్నర గంటలకు వలేటివారిపాలెం వస్తుందని, వలేటివారిపాలెం మండల కేంద్రంలో సభ జరుగు తుందని, సభకు అన్నీ తరగతుల ప్రజలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు దువ్వూరి జాన్, వివి రామారావు,పర్రె భాస్కరరావు, నేలకూరి వెంకటేశ్వర్లు,మంగి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

విష్ణు దేవాలయంలో ఘనంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర - మనుబోలు: స్థానిక విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చ కులు హనుమాన్ చాలు మూలవి రాట్యులకు సాంప్ర దాయ బద్ధం గా,శాస్రోక్తంగా వేదమంత్రాలతో పంచామృత అభిషేకా లను నిర్వ హించారు .ఈ కార్యక్రమంలో ఉభయ దాతలుగా రాధా కృష్ణయ్య- రాజేశ్వరమ్మ దంపతులు వ్యవ హరించారు. పెనుగొండ సుధాకర్, కసుమూరు రామ సుబ్బారెడ్డి, చల్లా శ్రీధర్, ముంగర ధనుంజయ రెడ్డి కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు.

తెగచర్ల గ్రామ పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



విశాలాంధ్ర - రాపూరు:రాపూరు మండలంలోని తేగచర్ల గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న మోహన్ రావుకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు. అదే గ్రామంలో హరిజనవాడలోని పాఠశాలలో పనిచేస్తున్న రాము ఉపాధ్యాయునికి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న సంద ర్భంగా సోమవారం తేగచర్ల ఎంపిటిసి ఈగ బుజ్జిరెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు గోళ్ళ కొండయ్య, సత్తు పెంచలస్వామి పూలమా లలు వేసి శాలువా కప్పి ఘనం గా సన్మానించారు

బోటనీ శాఖ నూతన గదిని ప్రారంభించిన ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన



విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: కోవూరు ప్రభుత్వ కళాశాలలో బోటనీ శాఖ నూతన గదిని, ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిపి.లక్ష్మీ ప్రసూన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బోటనీ అధ్యాపకులు ఎం. జాన్ పాల్ సొంత నిధులతో ఈ గదిని నిర్మించినట్లు తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని ఏర్పాట్లను తమ కళాశాలలో నిర్మించినట్లు తెలిపారు. తమ కళాశాలలో ఉన్నత విద్య కోసం నూతన అధ్యాయానికి నాంది పలికినట్లు పలువురు వక్తలు పేర్కొన్నారని తెలిపారు.

తెలుగు భాషా అమలును ప్రోత్సహిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

----- తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులుపి.విజయబాబు -----



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, విభాగాలకు చెందిన రచయితలను ప్రోత్సహిస్తూ, తెలుగు భాషా అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విస్తృతమైన, విశాలమైన దృక్పథంతో ముందుకు పోతున్నట్లు రాష్ట్ర అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులుపి.విజయబాబుపేర్కొన్నారు.సోమవారం నెల్లూరు నగరంలోని రహదారులు, భవనాల అతిధి గృహంలో రాష్ట్ర అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు, సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తో కలసి పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, విభాగాలకు చెందిన రచయితలను ప్రోత్సహిస్తూ, తెలుగు భాషా అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి.జగన్మోహన్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నా రన్నారు. తెలుగు భాష అమలు తీరుతెన్నులు, ఎంత శాతం అమలు అవుతున్నది, అమలులో వున్న ఇబ్బందులు ఏమిటి, తెలుగు భాష అమలుకు ఇంకా ఏమి చర్యలు తీసుకో వాలన్న విషయాలపై జిల్లాల వారీగా అధికారులతో సమీక్షించడం జరు గుచున్నదన్నారు. కంప్యూటరీకరణ తర్వాత తెలుగు భాష అమలులో సాంకేతికంగా వస్తున్న ఇబ్బందులు, సమస్య లను ఎలా అధికమించాలన్న దానిపై కూడా రాష్ట్ర అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ దృష్టి సారించి నట్లు విజయబాబు తెలి పారు. వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బోర్డులు తెలుగు లో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగు చున్నదన్నారు. అతిత్వరలో నెల్లూరులో దక్షిణాంధ్ర భాషా ప్రాంతీయ సదస్సు ను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా విజయబాబు తెలిపారు. పాత్రికేయులు వ్యాసాలు వ్రాయండి, రచనలు చేయండి, కవితలు,జర్నల్స్ వ్రా యండి, వాటిని పుస్తకాల రూపంలో గ్రంధాలయ సంస్థల సహకారంతో ప్రచు రించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలుతీసుకోవడం జరుగుచున్నద న్నారు.నార్ల వెంకటేశ్వరరావు, కాసినాధుని నాగేశ్వరరావు వంటి సుప్రసి ద్ధులైన జర్నలిస్టుల జీవిత చరిత్రను పుస్తకం రూపంలో ప్రచురించి ఈ సంవ త్సరం నవంబర్ మాసంలో ఆవిష్కరించేలా మీడియా అకాడమీ ప్రయత్నం చేస్తున్నట్లు కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. అలాగే 40, 50 సంవత్స రాల పాత్రికేయ వృత్తిలో అనుభవం వున్న ప్రముఖ పాత్రికేయుల అనుభవాలను, అభిరుచులను పుస్తకం రూపంలో ప్రచురించేలా కృషి చేస్తున్నట్లు, ఈ పుస్తకాలు భవిష్యత్ లోపాత్రికే యులకు స్ఫూర్తిగా నిలుస్తుం దన్నారు. డిప్లొమా జర్నలిజం కోర్సు ఏర్పాటు చివరి దశకు వచ్చిం దని తెలి పారు.మీడియా అన్నది కొన్ని ప్రామాణికాలను, విలువలను పాటిస్తూ, సమా జంలో, ప్రభుత్వంలో జరుగుతున్న లోటుపాట్లును, మంచి చెడులను వార్తల రూపంలో ప్రచురించాలేగాని, ప్రజలను తప్పుదారి పట్టించాలన్న సంకల్ప ధోరణితో వార్తలను ప్రచురించరాదని ఈ సందర్భంగా అయన గుర్తుచేసారు. వ్యవస్థలను గాడిలో పెట్టేలా, ప్రజలకు వాస్తవాలు చేపడంలో పాత్రికేయులు తమవంతు కృషి చేయాలని కొమ్మినేని శ్రీనివాస రావు కోరారు. ఈ పాత్రికేయు సమావేశంలో రాష్ట్ర అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ డి మస్తానమ్మ, దాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీసిఆర్ పియఫ్ జిల్లా కార్యదర్శిగా మాధవి నియామకం

విశాలాంధ్ర - కావలి: పట్టణానికి చెందిన నాగిశెట్టి మాధవి ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రకాశం జిల్లా కార్యదర్శిగా నియమితుల య్యారు.సోమవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ లు నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించారని చెప్పారు. ఎప్పుడూ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో నీతి నిజాయితీ గా పనిచేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ పై నిషేదం విధించిందని తెలిపారు. అయినా ఇంకా ప్లాస్టిక్ వాడకం జరుగు తుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం అని అన్నారు. ప్లాస్టిక్ విషయంలో అధికారులు చొరవ తీసుకుని తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగ దారులు ఎక్కడా మోసపోకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లా ఫోరం సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని చెప్పారు. నాకు జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ లకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె తెలియజేశారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కావలి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు వంశీ పిలుపు మేరకు కావలి రెడ్ క్రాస్ భవనం నందు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యువత భారీగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని బీజేవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి విష్ణు తేజరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముకని అన్నారు.భారతీయ జనతా పార్టీ దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణా ధ్య క్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు పునూరు మాధవి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ నాయు డు, మంద కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కావలి: మూమెంట్ ఇండియా సూచనల మేరకు ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు మానవ అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మానవ అక్రమ రవాణాకు సంబంధించిన ఫ్లే కార్డులను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, నైతిక విలువలు, బాల్య వివాహాలు,విద్య ప్రాముఖ్యత, తదితర విషయలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్ యజూనియర్ కాలేజీ కరెస్పాండంట్ ఎస్. వెంకయ్య, మట్టా కొండయ్య,స్వచ్ఛందసంస్థల గౌరవ అధ్యక్షులుషేక్ ఖాదర్ బాషా,వి. ఎం.ఎస్. ఆర్. మాలి, రాయపాటి దిలీప్ కుమార్, జమీర్, రఫీ అహమ్మద్, ప్రసాదరావు, అజిత్‌బాబు,మహమ్మద్ అలీం, బ్రహ్మయ్య, హరినాథ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జెసిఎస్ గృహసారధులు ఇన్సూరెన్స్ నమోదు శిబిరం

విశాలాంధ్ర - లింగసముద్రం :లింగసముద్రం మండలంలోని పెదపవని- 1,2 గ్రామ సచివాలయల పరిధిలోని సచివాలయ కన్వీనర్లకు మరియు గృహ సారథులకు వైఎస్ఆర్సిపి కల్పిస్తున్న జీవిత బీమా నమోదు కార్యక్ర మం జరిగింది..ఈ కార్యక్రమంలో జెసిఎస్మండల కన్వీనర్ వరికుటి కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, సర్పంచ్ మంద కొండయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాపూరులో చెరువులు,రోడ్డు ఆక్రమణ

సంబంధిత అధికారులకు ముడుపులు అందుతున్నాయా?

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండల కార్యాలయంలో స్పం దన కార్యక్ర మములో ప్రభుత్వ భూ కబ్జాలపై విశ్రాంతి ఉద్యోగి మన్నూరు అక్బర్ తాహసిల్దార్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజెసారు పట్టణంలో ఈదల చెరు వు, దాబల చెరువు,బుర్రకాలువ తిక్కనపార్క్,సామాజికఆరోగ్య కేంద్రం నేషన ల్ హైవే రోడ్ కు ఇరువై పులా పక్కా కట్టడాలు నిర్మించు కుని పం చాయతీ ప్లాన్‌లో అ నుమతి లేకుండానే పంచాయ తీ కార్యాల యంలో కరెంటు మీటర్ల కోసం అనుమ తి సర్టిఫి కెట్లు తీసుకుని భూ కబ్జాలకు పాల్ప డి బాదు గలకు ఇచ్చుకుంటు న్న పంచాయతీ అధికారులు కానీ పిడబ్ల్యూడి మరియు ఆర్ అండ్ బి అధికా రులు పట్టించు కోనక పో వడం సుప్రీం కోర్టు చెరువులు, కాలు వలు,అక్రమణు లను, ప్రభుత్వ భూములను అక్రమించిన ఎటు వంటి నోటీసులు లేకుండాతొల గించాలని కోర్టు తెలియజెసినా అధికారుల నిర్లక్ష్యమే, అధికా రులకు చేతులు తడపడంవల్ల రాపూరు పట్టణంలో చాలా దగ్గర ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా చేసుకుంటున్నారు. ఈ కట్టడాలకు పంచాయతీ అధికా రులు ఏ విధముగా కరెంటు మీ టర్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని తెలియవలసి ఉందని. తొమ్మదల దొడ్డి కాలువ ఎన్నో సంవత్సరాల నుంచి12 అడుగుల వెడల్పున్న కాలువ రెండున్న అడుగు వున్నదని తొ మ్మిదిన్నర అడుగులు అక్రమణకు గురైందని ఎన్ని సార్లు తెలి యజెసిన స్పందించక పోవడం సంబంధిత అధికారులకు ము డపులు అందడంతో స్పందించ దంలేదని,ఈ కట్టడాలు పంచాయతీ కార్యాలయమునకు క నుచూపు మేరలో నే ఉన్నవి. ఇప్పటికైన అధికారులు స్పదిం చి అక్రమణకు గురైన చేరువు లు,కాలువలు,రోడ్డు సైడ్ కట్ట దాలను చూపిస్తామని, సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను సం బంధిత అధికారులు పాటిం చాలని,ప్రజలకు భద్రత కల్పం చాలని,రాపూరు ప్రజల విన్న పం తో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజెసామని విశ్రాంతి ఉద్యోగి మన్నూరు అక్బర్ తెలి యజెసారు.

8 గ్రామాలలో సర్వే పూర్తి

విశాలాంధ్ర - ముత్తుకూరు : వైయస్సార్ జగనన్న భూరక్ష, భూ హక్కు పథకం కింద చేపడుతున్న భూముల సర్వే మండలంలోని ఎనిమిది రెవెన్యూ గ్రామాల్లో పూర్తయిందని తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లతో ఈ పథకం పనులపై కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అలాగే సర్వే సిబ్బంది రైతుల వద్దకు వచ్చినప్పుడు వారి పట్టాదారు పాసుపుస్తకాలను, పట్టా కాగితాలను వారి వద్ద ఉన్న పత్రాలను చూపించాల్సి ఉంటుందని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటోమోటివ్ సర్వీసు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రయి వేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అత్యా ధునిక సర్వీసు కేంద్రాన్ని నగరంలో అందు బాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి ఒక ప్రకటనలో తెలిపారు. అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటి అన్నారు. ఆటోమోటివ్ మాన్యు ఫాక్చరర్స్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు సేవలను అందించేందుకు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా టిప్పర్లు, ట్రావెల్ బస్సులు, ఐసివి గూడ్స్ వాహనాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని దృష్టిలో ఉంచు కుని కస్టమర్ అవసరాల రీత్యా ఈ వర్క్షాపును స్థాపించినట్లు తెలిపారు. వాణిజ్య వాహనాల వర్క్షాపులో అగ్రగామిగా ఉందని తెలిపారు. అశోక్ లేలాండ్ ఒయక్క బెస్ట్ ఇన్ క్లాస్ ఉత్పత్తులతో పాటు కస్టమర్ల అవసరాలపై పూర్తి స్థాయి సర్వీసును అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

చంద్రన్నా... నీ వెంటే మేమంతా

- కందుకూరులో గర్జించిన మహిళాలోకం
- బాబుకి మద్దతుగా భారీర్యాలీ, రిలే దీక్షలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, కందుకూరు మహిళలు కదం తొక్కారు. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వందలాది మంది మహిళలు, చంద్రబాబు మద్దతుగా కందుకూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రన్నకు అండగా మేమున్నాం, సైకో జగన్ ను తరిమి కొడతాం అంటూ నినాదాలతో హెూరెత్తించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుఆధ్వర్యంలో నల్లబెలూన్లు చేతబట్టి, నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం నియోజవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇంటూరి నాగేశ్వర రావు తో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం , నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య, పార్టీ నేతలు, మహిళలంతా సోమేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని కోరుకుంటూ, 101 కొబ్బరికా యలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆడబిడ్డలచేత కన్నీళ్లు పెట్టించిన ఈ జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య, కందుకూరు పట్టణ మరియు మండల పార్టీల తెలుగుమహిళ అధ్యక్షులు ముచ్చు లక్ష్మీరాజ్యం, జొన్నలగడ్డ రమణమ్మ, సన్నెబోయిన ప్రభావతి, మన్నం శైలజ, గురజాల ఆంతోనమ్మ, నెల్లూరు పార్లమెంటు మహిళా కమిటీ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, మహిళ నేతలు కల్లూరి శైలజ, సింగమనేని పద్మ, మర్రిబోయిన మాధవి, తోకల మాధవి, కంసాని మయూరి, షేక్ రసూల్ బి, ద్రాక్షాయణి, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతం, అత్తంటి శ్రీలక్ష్మి, తుమాటి బుజ్జమ్మ, శ్రీదేవి, భారతి, కత్తి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్ సమస్యలపై దివంగతనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికివినతిపత్రం

విశాలాంధ్ర - బిట్రగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బోగోలు మండలంలోనివిద్యుత్ మీటరురీడర్స్ సోమవారం బోగోలు కూడలిలోని దివంగతనేతడాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతు రాష్ట్రంలో సుమారు4500మంది మీటర్ రీడర్లు15 సం?లనుండి 25 సం?కు పైగా పనిచేస్తున్నారని తమరికుమారుడైన జగన్మోహన్ రెడ్డిముఖ్య మంత్రికాక ముందు పాదయాత్రలోమరియు5కోట్ల మంది జనభా చూస్తున్నా అసెంబ్లీ క్యాబినెట్ సమావేశంలోమీటర్ రీడర్లకు థర్డ్ పార్టీవిధానాన్ని రద్దు చేసినేరుగావారికి జీతాలువారి బ్యాంకుఖాతాలలో పడేట్టు కలెక్టర్లకు ఆదేశాలుజారీచేయడంజరిగిందని చెప్పారన్నారు కాని4సం పదవీకాలంపూర్తి అయినప్పటికీ న్యాయంచేస్తానని ఉద్యోగభద్రత కల్పిస్తానని, రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామీనెర వేరలేదన్నారు ఇచ్చి ఉన్నారు.నాలుగు సంవత్సరాలుగావిద్యుత్ మీటర్ లీడర్స్ కున్యాయం చెయ్యకపోగా మీటర్ రీడర్స్ పైకక్షసాధింపు చర్యగాస్మార్ట్ మీటర్లు బిగించాలం టున్నారరుకావునపై సమస్యలను ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డిదృష్టికి తెలియజేయాలని, రాజశేఖరరెడ్డి విగ్రహం వద్దకివచ్చి విన్నవించుకొంటున్నామన్నారు పై కార్యక్రమంలో నెల్లూరు జిల్లా మీటర్ రీడర్స్ యూనియన్ ప్ర ధాన కార్యదర్శి బత్తులరవిచంద్ర మిటర్ రిడర్స్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మేకపాటి,వంటేరు లను మర్యాదపూర్వకంగా కలిసిన అలీ అహ్మద్

విశాలాంధ్ర - వరికుంటపాడు: కావలి మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి, ఉదయగిరి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను దుత్తలూరు వైసిపిపార్టీ కార్యాలయం నందు మర్యాద పూర్వ కంగా కలిసిన ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం లోని పలు మండలాల పార్టీ పరిస్థితులు, గ్రూపు రాజకీయాల పట్ల చర్చించినట్లు మరియు నియో జకవర్గంలో పార్టీ గెలుపుకు ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నట్లు అలీ అహ్మద్ అన్నారు.

నేరస్తులు పాలకులు అయితే నీతిమంతులు జైలుకే: పసుపులేటి

విశాలాంధ్ర- బిట్రగుంట: అవినీతిపరులు నేరస్తులు పాలకులు అయితే నీతిమంతులు జైలుకు వెళ్లడం ఖాయమని ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు పసుపులేటి సుధాకర్ బోగోలులోఅన్నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేతనారాచంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సోమవారంచెంచులక్ష్మిపురంలోని తనస్వగృహం నుండి బోగోలు అంబేద్కర్ కూడలివరకుభారీ ర్యాలీఆయననిర్వహించాడు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళుల ర్పించిన అనంతరంఆయన మాట్లాడుతూచంద్రబాబుచేసిన అభివృద్ధియువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారాకల్పించిన విద్యాఉపాధిప్రపంచదేశాలలోని మేధావులురాజకీయవిశ్లేషకులకు కనిపిస్తుంటేఅధికారదాహంతో కళ్ళుమూసుకునిపోయినవైకాపా నాయకులకుకనిపించడం లేదన్నారు తానురాజకీయ పార్టీలకుఅతీతంగాకులమత బేధాలతారతమ్యం లేకుండాపేద బడుగుబలహీనవర్గాలనుండి వచ్చిననాయకునిగా చంద్రబాబుకు మద్దతుతెలుపుతున్నానన్నారు చంద్రబాబునుబే షర త్తుగా విడుదల చేసేంతవరకు గ్రామగ్రామంలో దీక్షలుకొ నసాగి ంచాలన్నాడుపైకార్యక్రమంలోమండలం నలుమూలలనుండి బారీగాతరలి వచ్చినమహిళలుకార్యకర్తలు, పసుపులేటియువసేన పాల్గొన్నారు

2000 మంది ఉద్యోగులకు వేమిరెడ్డి దంపతులచే వస్త్ర బహుకరణు



విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డి దంపతులుసోమవారం తిరుమలలో దాదాపు 2 వేలమంది ఉద్యోగులకు వస్త్ర బహుకరణ చేపట్టారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కూలి దండు ప్రదర్శనలో నెల్లూరు జిల్లా నాయకులు



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బాపట్ల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22 వ మహాసభల సందర్భంగా సోమవారం జరిగిన కూలి దండు మహాప్రదర్శనలో నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. సాగు భూములు ఉపాధి సాదన సామాజిక న్యాయం కోసం దళితులు గిరిజనులు మైనారిటీ వేనుకబడిన కులాలు భూస్వామ్య పెత్తందారి దోపిడి అంటరానితనం లాంటి దురాచారాలు విడాలని మనిషిని మనిషిగా చూడాలని 90 ఏళ్ళ క్రితం నెల్లూరు జిల్లాలో పుచ్చలపల్లి సుందర య్య స్వగ్రామమైన అలగాని పాడులో కూలీసంఘంగా ఆవిర్భవించి తెలుగు నాట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా విస్తరించి దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ఒక సంఘంగా ఏర్పడినది. ఆసంఘం యొక్క రాష్ట్ర మహాసభలు బాపట్ల పట్టణంలో జరుగుతున్నది ఈ సందర్భంగా జరిగిన మహా కూలి దండు ప్రదర్శనలో రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేరు రంగారావు భూకమీటి సిపార్సులు అములుచేయాలని రాష్ట్రంలో వ్యవసాయ కార్మిక అన్ని సమస్యలపై సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాల కోసం జాతీయ ఉపాధీ హామి చట్టం మహిళలు దళితులపై దాడులు ..భూపోరాటలల్లో అనేక విజయాలు సాదించి పేదలు భూపంపిణి చేశారు బాపట్ల పట్టణంలో జ్యోతి రావు పూలే విగ్రహం నుండి ప్రారంభమై రథం సెంటర్ వరకు కూలీ దండు మహాప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ సంఘం నెల్లూరుజిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాలకోటయ్య , ప్రధాన కార్యదర్శి నంది పోగు రమణయ్య, నెల్నూరు జిల్లావ్యవసాయ కార్మిక నాయకులు కార్మికులు ఉపాదీకూలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవతో పర్యావరణ పరిరక్షణసాధ్య



విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ ర్యాలీ కార్యక్రమం జరిగింది. నగర పంచాయతీ సిబ్బంది పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి ఈ ర్యాలీ ప్రారంభించారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నగర పంచాయతీ కమిషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు చెత్తను వీధిలో ఎక్కడపడితే అక్కడ పడవేయవొద్దని మనవి చేశారు. ఇంటిలోనే తడి చెత్త ,పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేయాలని కోరారు. ఇంటి వద్దకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు చెత్తను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడూరు మధుసూదన్ రెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ అనంతమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గడ్డం మోహన్‌రావుకి ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మండలం లోని తేగచర్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా,గణిత ఉపాధ్యాయులుగా పనిచెస్తున్న మోహన్ రావుకు సెప్టెంబరు 5న జరిగిన జాతీయ ఉపాధ్యా య దినోత్సవం నాడు నెల్లూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కలెక్టర్ కార్యలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్ర మంలోవిద్యా శాఖాధికారుల సమ క్షంలో అవార్డును స్వీకరించారు. అక్రమంలో అయన పనిచేసే మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తెగచెర్ల నందు కాం ఫ్లెక్స్ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు ,తల్లిదండ్రులు మరియు గ్రామస్థులుమోహన్‌రావు , ప్రధానోపాధ్యాయులు గణిత ఉపాధ్యాయులుగా వారందించిన సేవలను కొనియా డారు. వారిని ఘనంగాసన్మానించారు.

రైతు భరోసా కేంద్రాలతో ఒరిగిందేమీ లేదు

- 2024 ఎన్నికల్లో వైసిపి గాలిలో కొట్టుకుపోవడం ఖాయం
- మాలేపాటి ఆధ్వర్యంలో కొనసాగిన 12వ రోజు దీక్షలు

విశాలాంధ్ర - కావలి: రైతు భరోసా కేంద్రాల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని, అన్ని విధాలా రైతులను అంధకారంలోకి నెట్టిన ఏకైక ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వమని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని రైతు సంఘం నేతలు, తెలుగు రైతు విభాగం సభ్యులు, టీడిపి పార్టీ కుటుంబ సభ్యులతో 12వ రోజు రిలే నిరాహార దీక్షలు ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జరిగాయి. దీక్షలో పాల్గొన్నటువంటి వక్తలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న అన్యాయాలపై తమ గళం వినిపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైతుల ఆత్మహత్యల్లో దేశంలో మొదటి స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో కొనసాగుతుండటం బాధాకరం అన్నారు. దీక్షలో పాల్గొన్న వారంతా "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు.రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడు చైతన్యవంతం కావాలని, మన రాష్ట్ర భవిష్యత్తుతో పాటు మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం చంద్రబాబు నాయుడిని సీఎంగా చేసుకోవాలని కోరారు. కావలి నియోజకవర్గం నుండి ఈ రిలే నిరాహార దీక్షకు భారీ సంఖ్యలో తరలివచ్చిన రైతు కుటుంబాలకు, సోదర, సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని 2024 ఎన్నికల నాటికి అమలులోకి తీసుకురావాలి

- కావలి ఉమెన్ ఫోర్స్, జమాయతే ఇస్లామి హింద్ చర్చావేదిక డిమాండ్

విశాలాంధ్ర - కావలి: అమోదించబడిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని 2024 ఎన్నికల నాటికి అమలులోకి తీసుకురావాలి కావలి ఉమెన్ ఫోర్స్, జమాయతే ఇస్లామి హింద్ చర్చావేదిక డిమాండ్ చేశాయి. సోమవారం తుఫాన్ నగర్ లో ఉన్న జమాయితే ఇస్లామీ హింద్ కార్యాలయంలో కావలి ఉమెన్ ఫోర్స్, జమాయతే ఇస్లామీ హింద్ సంయుక్తంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల పార్లమెంటులో ఆమోదించబడిన చట్టం పై చర్చావేదిక జరిగింది. ఈ వేదికకు ముఖ్య అతిధులుగా జమాయతే ఇస్లామి హింద్ రాష్ట్ర బాధ్యులు ఫాతిమా కౌర్, జిల్లా బాధ్యురాలు జహీదాబేగం పాల్గొని సందేశమిచ్చారు. వారు మాట్లాడుతూ 2029 లో అమలవుతుందని కేంద్రప్రభుత్వం చెపుతున్న ఈ చట్టాన్ని హడావుడిగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ఏ ఉద్దేశంతో ఆమోదించారన్నారు? పైగా ముస్లిమ్ మైనారిటీలు, ఓబిసి, ఎస్సి, ఎస్టీ, అల్పసంఖ్యాక వర్గాల స్త్రీలకు కూడా మహిళా రిజర్వేషన్ వర్తిస్తుందని ఆమోదించే ముందే చెప్పకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద, కార్యవర్గ సభ్యులు ఫాతిమా, నూర్జహాన్ , లక్ష్మి, రమాదేవి, ఉపాధ్యక్షురాలు టి.సుజాత, జమాయతే ఇస్లామి హింద్ సభ్యులు హుమారా, సమీరా, బుష్రా , పర్విన్ , షకీలా చర్చలో పాల్గొన్నారు.

సుదర్శనయాగంతో రాక్షస సంహారం

: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : మాజీముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ. నెల్లూరులో టీడీపీ నాయకులు మహాజ్వాలా లక్ష్మీ నృశింహ సుదర్శన మహాయాగం చేపట్టారు. నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ సూచనల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమంజరిగింది. యాగం కోసం ప్రత్యేకంగా యజ్ఞవాటికను సిద్ధం చేసిన పండి తులు చంద్రబాబు గోత్ర నామాలతో ముందుగా అర్చనలు చేశారు. గణపతి పూజ అనంతరం మంత్రయుక్తంగా సుదర్శన మహాయాగం చేసి పూర్ణాహుతి నిర్వహించారు. రాక్షస సంహారం కోసం శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రాన్ని వినియోగించారు.ఏపీలో రాక్షస పాలన అంతమయ్యే రోజు దగ్గరలోనే ఉందంన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడిని ప్రజలు మళ్ళీ సీఎంగా చూస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక అనురాధ, ముప్పాళ్ల విజేత రెడ్డి,ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, మామిడల మధు, ధర్మవరపు సుబ్బారావు, ప్రశాంత్ కుమార్, కప్పిర శ్రీనివాసులు, అజయ్ రెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర -లింగసముద్రం : మండల పరిధిలోని విఆర్ కోట గ్రామ శివారు ప్రాంతంలో గల మన్నేరు నది నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న డాక్టర్ను డ్రైవర్ను ఎస్ఐ బాజీ బాబు సిబ్బంది సహాయంతో సోమవారం ఉదయం పట్టుకున్నారు. ఈ క్రమంగా స్వాధీన పరుచుకున్న టాక్టర్ డ్రైవర్ను పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఇసుక మట్టి అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నిరంతర నిఘా ఉంటుందని ఎవరు అక్రమాలకు పాల్పడిన చర్యలు తోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ కార్యక్రమం



విశాలాంధ్ర - కందుకూరు రూరల్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) దినోత్సవం 24 సెప్టెంబర్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాలలో రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు పనిచేస్తున్నాయి. అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవి కుమార్ మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. విద్యార్థులు సేవా తత్వాన్ని విద్యార్థి దశ నుంచే ఎలా పెంపొందించుకోవాలో తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ సిహెచ్ శంకర్ రావు మరియు శ్రీ నరేష్ రాజా విద్యార్థులకు వివిధ రకాల ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు కళాశాలలో చేపట్టే వివిధ రకాల సేవా కార్యక్రమాలు మరియు వాటి ఆవశ్యకత గురించి వివరించారు.

జలదంకిలో యువ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - జలదంకి : నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు జలదంకి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నందు బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ వద్దే శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 22 మంది యువకులు రక్తదానంచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి ముందుగా శ్రీపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటువంటి గ్రామంలో రక్తదానం చేస్తున్న యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం నరేంద్ర మోడీ జ్ఞాపికను జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి చేతుల మీదుగా రక్తదానం చేసిన వారందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి రంగారావు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు హనుమారెడ్డి, బీజేవైఎం కోస్తాంధ్ర జోనల్ ఇంచార్జి యశ్వంత్ సింగ్, జలదంకి ఎంపీటీసీ సభ్యులు కుట్టుబోయిన మాధవరావు యాదవ్, జలదంకి ప్రధాన కార్యదర్శి కంచెర్లశరత్‌బాబు, కలిగిరి మండలఅధ్యక్షుడుచంద్రమౌళి, వింజమూరు మండల మాజీ అధ్యక్షుడు గున్నంప్రసాద్‌రెడ్డి, ఆర్.వి కృష్ణ రెడ్డి, యుమోర్చా నాయకులు మాలె బాలకృష్ణారెడ్డి, లెక్కమనేని రాజేష్ నాయుడు, కొండా పురం బిజెపి మండల అధ్యక్షుడు మాలేపాటి మల్లికార్జున నాయుడు, సాయి కృష్ణ,దుత్తలూరు బిజెపి మండల అధ్యక్షుడు చుండి హరి గోపాల్ రెడ్డి, జలదంకి మండల బీజేపీ ఉపాధ్యక్షుడు రామల కృష్ణారెడ్డి , పరుసు మధు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి, వంగవరపు మధుసూదన్ రెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు బలభద్ర ప్రభాకర్ , యువ మోర్చా ఉపాధ్యక్షులు, కమతం బాలకోటయ్య యాదవ్, ఆతిన చైతన్య యాదవ్, కామేపల్లి మణికంఠ, శనివరపు ప్రవీణ్ కుమార్, లక్ష్మణ్, పెద్దిరెడ్డి సాయి కృష్ణ , జలదంకి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు గోసుప్రసాద్ యాదవ్ , కార్యదర్శి వాకా హజరత్ రెడ్డి, కావలి రెడ్ క్రాస్ సిబ్బంది శేషమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో జగన్ ప్రభుత్వం సాగిస్తున్న

పాశవిక నిర్బంధాన్ని ఖండిస్తున్నాం

- అక్రమంగా అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి
- న్యాయమైన అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- సి.పి.ఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్



విశాలాంధ్ర - కావలి: అంగన్వాడీ వర్కర్లు శాంతియుతంగా తలపెట్టిన ధర్నాని భగ్నం చేయడానికి జగన్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో సాగిస్తున్న పాశవిక నిర్బంధాన్ని ఖండిస్తున్నామని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా వున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏ.ఐ.టి.యు.సి, ఐ.ఎఫ్.టి.యు, సి.ఐ.టి.యు సంఘాల నాయకత్వంలో వున్న మూడు అంగ న్వాడీ వర్కర్ల యూనియన్లు ఉమ్మడిగా విజయవాడలో ధర్నాకి పిలుపుని చ్చా యని, కానీ రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్య లను పరిష్కరించడానికి పూనుకోకుండా ధర్నాని నిషేధించి, విజయ వాడలోని ధర్నా చౌక్ని భారీ పోలీసు బలగాలతో నింప వేసిందన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ధర్నాకి తరలివస్తున్న అంగన్వాడీ మహిళలను, కార్మిక సంఘాల నాయకులకు ధర్నాకి వెళ్ళవద్దని ఆదివారం నుండే పోలీసులు హెచ్చరికలు, నోటీసులు జారీచేసారని, అయినా పోలీసు హెచ్చరికలు లెక్కచే యకుండా ధర్నాకి తరలి వెళ్తున్న అంగన్వాడీలను, నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించారన్నారు. కొంతమందిని గృహ నిర్బంధంలో వుంచారని,విజయవాడ, ఏలూరు, జంగారెడ్డి గూడెం, తదితర ప్రాం తాల్లో వందల మందిని అరెస్టులు చేసి నిర్బంధించారన్నారు. నిర్బంధాలని అధిగ మించి విజయవాడకు చేరుకున్న అంగన్వాడీ మహిళ లను, నాయకు లను రోప్ పార్టీతో అడ్డుకుంటూ, ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ విజయవాడ నగరాన్ని పోలీసు నగరంగా మార్చివేశారన్నారు. అరెస్టుచేసి నిర్బంధించిన వారిలో అంగన్వాడీ సంఘాలు, కార్మిక సంఘాల నాయకుల తోపాటు, ఐ.ఎఫ్. టి.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రసాద్,కె.పోలారి, రాష్ట్ర ఉపాధ్య క్షులు ఆర్. హరికృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.వెంకటేశ్వరరావు. కె.వి.రమణ, ఎ.రవిచంద్ర, బద్దవెంకట్రావు, ఐ.ఎఫ్.టి.యు అనుబంధ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గంగాదేవి, వి.ఆర్. జ్యోతి, ఉపాధ్యక్షులు భారతి, రాష్ట్ర నాయకులు శోభ, నాగ రత్నం, ఏ.ఐ.టి. యు.సి ప్రధాన కార్యదర్శి ఏ.వి. నాగేశ్వరరావు, ఆసంఘం అనుబంధ అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.లలిత, రాష్ట్ర నాయకులు కె.ప్రేమ, సుగుణమ్మ, సి.ఐ.టి.యు అనుబంద అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె. బేబీరాణి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సుబ్బ రావమ్మ, మరియు పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర నాయకురాళ్ళు పి.పద్మ, కె.దుర్గ, పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకుడు రాజేష్ తదితరులు వున్నా రన్నా రు. అంగ న్వాడీ వర్కర్లు, హెల్పర్లుపై, కార్మిక సంఘాల నాయకులు, కార్యక ర్తలపై నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులు సాగించ డాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేసి వారు శాంతి యుతంగా ధర్నా చేసుకోవడానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంగన్వాడీల సమస్యలైన వర్కర్స్, హెల్ప ర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పి.ఎఫ్, గ్రాట్యూటీ, ఇ.ఎస్.ఐ కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, అఖరి వేతనం లో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, వివిధ రకాల యాప్లను ఒకే యాప్ లోకి తెచ్చి విధులు నిర్వహించే విధంగా సవరించాలని, తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.